# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 393 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.22.06.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875



## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## 24న పీసీసీ పీఏసీ మీటింగ్‌కు హాజరుకానున్న సీఎం రేవంత్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21**

హైదరాబాద్, పీసీసీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ ( పీఏసీ ) మీటింగ్ ఈ నెల 24న ఉదయం 11 గంటలకు గాంధీభవన్ లో జరగనుంది. పీసీసీ చీఫ్మహేశ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు హాజరుకానున్నారు. లోకల్ బాడీ ఎన్నికలతో పాటు రాజకీయ పరమైన కీలక అంశాలపై ఈ మీటింగ్ లో చర్చించి ఓ నిర్ణయం తీసుకోనున్నారు. తర్వాత పీసీసీ అడ్వయిజరీ కమిటీ మీటింగ్ ఉంటుంది. కొత్తగా నియమితులైన పీసీసీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులకు నియామక పత్రాల అందజేత కార్యక్రమం కూడా జరుగుతుంది.

## ఎల్లుండి తెలంగాణ కేబినెట్ భేటీ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21**

బనకచర్లపై ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో ఈ విషయమై వివాదాలు కోరుకోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం అవసరమైతే ఏపీ ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపిన సీఎం ఎవరి కోసమో తమ హక్కులను వదులుకోవడానికి సిద్ధంగా లేమని ఇదివరకే క్లారిటీ ఇచ్చిన రేవంత్.

## విశాఖలో యోగాంధ్ర వేడుకలుహాజరైన ప్రధాని




**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 21**

విశాఖలోని ఆర్కే బీచ్ రోడ్డులో 'యోగాంధ్ర' వేడుకల– 7 గంటలనుంచి 7.45 గంటలవరకు యోగాసనాలు 8 వేల వాహనాల్లోయోగాసాధకుల తరలింపువెయ్యి మంది సామర్థ్యం తో 326 కంపార్ట్‌మెంట్లు ఏర్పాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి వాట్సప్‌లోకంపార్ట్‌మెంట్ వివరాలు 10 కంపార్ట్‌మెంట్లకు ఒక10పది పడకల ఆస్పత్రి 5 లక్షల టీషర్టులు, 3.5 లక్షల మ్యాట్లు అందజేత వరల్డ్ రికార్డు క్రియేట్ చేసిన యోగా సాధకులు.వేడుకలకు ఘనంగా ముగింపు హాజరైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, జనసేన అధినేత, గవర్నర్ తదితరులు

## తెలంగాణ జీవనాడి విజయ గాథ!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21**

రోజు తెలంగాణ చరిత్రలో ఒక గొప్ప మైలురాయి రోజు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభమై ఆరు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బి ఆర్ ఎస్ ఎం ఎల్ సి. కవిత ఈ ప్రాజెక్టును తెలంగాణ జీవనాడిగా అభివర్ణించారు. 'కాళేశ్వర గంగతో తెలంగాణ కాళ్లు కడిగిన రోజు నేడు' అని ఆమె ట్వీట్ చేశారు. ఈ ప్రాజెక్టు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ యొక్క భగీరథ సంకల్పానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇది తెలంగాణ రైతులకు నీటి ఆధారంగా మారిందని ఆమె పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచ సాగునీటి రంగ చరిత్రలో అత్యంత వేగంగా పూర్తైన ప్రాజెక్టుగా రికార్డు సృష్టించింది. కేవలం మూడున్నర సంవత్సరాలలోనే ఈ భారీ ప్రాజెక్టును పూర్తి చేసి, జాతికి అంకితం చేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని కవిత గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు తెలంగాణలోని నీటిపారుదల సమస్యలను పరిష్కరించడమే కాకుండా, రైతుల జీవన ప్రమాణాలను ఉన్నతం చేసింది. ఈ సాధన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వ్యవసాయ రంగాలకు కొత్త ఊపిరి పోసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు



తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు ఒక వరంగా మారింది. ఈ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందుతోంది, రైతుల కలలను నిజం చేస్తోంది. 'ఎప్పటికీ తెలంగాణకు కాళేశ్వరమే లైఫ్‌లైన్' అని కవిత పేర్కొన్నట్లుగా, ఈ ప్రాజెక్టు తెలంగాణ రైతాంగానికి, రాష్ట్ర అభివృద్ధికి ఒక శాశ్వత ఆధారంగా నిలిచిపోతుంది. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ గర్వకారణంగా, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అద్దం పడుతుంది.






## తెలంగాణ కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జయశంకర్ సార్ కేటీఆర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21**

హైదరాబాద్ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జయశంకర్ సార్. తెలంగాణ భావజాల వ్యాప్తికి సార్ చేసిన కృషి అసామాన్యం. అంకెలు, లెక్కలతో సహా ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సహేతుకంగా వివరిస్తూ.. ప్రజలను చైతన్యపరిచిన మహా మనిషి జయశంకర్ అని కేటీఆర్ పేర్కొన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్‌కు ఒక గురువులా ఉంటూ.. మలిదశ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన సార్ భౌతికంగా మన మధ్య లేకపోవడం తెలంగాణకు తీరని లోటు. తెలంగాణ పోరాటంలో వారి సేవలను గుర్తిస్తూ.. జయశంకర్ సార్ పేరును భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ విద్యాలయానికి పెట్టి బీఆర్ఎస్ ప్రభుత్వం వారిని గౌరవించుకుంది అని కేటీఆర్ గుర్తు చేశారు. సదా సార్ యాదిలో.. జోహార్ జయశంకర్ సార్! అని కేటీఆర్ నినదించారు.

## ఆర్టీసీ బస్సు ఆటో ఢీ

**ఖమ్మం రూట్లోని లింగాల ముచ్చర్ల కు మధ్యలో ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొట్టింది ఈ సంఘటనలో నలుగురు మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వీరు ఇల్లందు పట్టణంలోని ఇందిరానగర్ కు చెందిన వారని తెలిసింది**












పైన తెలిపిన ఫోటోలో ఉన్న వ్యక్తులు ఇందిరానగర్ సంబంధించిన వాస్తవులను తెలిసింది లింగాల దగ్గర ఆర్టీసీ బస్సు యాక్సిడెంట్ లో మరణించినట్టు సమాచారం

గాయపడిన వ్యక్తుల వివరాలు

గాయపడిన వ్యక్తుల వివరాలు

1) SK. సలీం ఆటో డ్రైవర్
2) జరుపుల కమల
3) షేక్ మహబూబ్
4) షేక్ అలీమా
5) SK. సొందుబి చనిపోయిన మహిళ

వీళ్లంతా ఇల్లందు గ్రామ వాస్తవ్యులు అని ప్రాథమిక సమాచారం

# మూడు నెలలవుతున్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఇవ్వకపోవడం దారుణం

**సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం..**




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మాగనూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరుతూ మాగనూర్ మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు అధ్యక్షులు వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలు అవుతున్న వేతనాలు ఇవ్వకపోవడంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ, మంచినీరు అందిస్తూ వీధి దీపాలు వెలిగిస్తూ ప్రజల శ్రేయసే తమ శ్రేయస్సుగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఇవ్వకుండా వారితో పస్తులతో పనిచేయించుకోవడం దారుణమని విమర్శించారు గత మూడు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికులకు యూనిఫార్మ్, చెప్పులు, బూట్లు చీపురు కట్టలు తదితర పనిముట్లు ఇవ్వడం లేదని సొంత డబ్బులతో పనిముట్లు కొనుక్కొని పనిచేస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కరోబాలను ప్రత్యేక కార్యదర్శులుగా గుర్తించాలన్నారు అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రం ఎంపీడీవో రహీముద్దీన్ ,ఎంపీ ఓ విజయలక్ష్మిలకు వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ ధర్నాలో గ్రామపంచాయతీ ఉద్యోగ కర్మల సంఘం మాగనూరు మండల అధ్యక్షులు అశోక్ , నాయకులు హనుమంతు చెప్ప ఆశప్ప అనీఫ్ నర్సింలు బసవరాజు. తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగ సమస్యలు పరిష్కారించాలి. ఏ ఐ వై ఎఫ్ సి వై ఎఫ్ ఐ. పిడిఎస్యూ




నివాస్ న్యూస్ ప్రతినిధి. అమరచింత మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని...యువజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అమరచింత మండలం లోని అన్ని గ్రామాలలో ఉన్నంటువంటి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనంలో వారానికి మూడు గుడ్లు పెట్టాల్సి ఉండగా రెండు గుడ్లు మాత్రమే పెట్టి మిగతా వాటికి బిల్స్ రావడం లేదని మిగిలిన గుడ్లు పెట్టకుండా వ్యవహరిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా విద్యార్థులకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలు, నోట్స్ ,దుస్తులు మరమ్మతులకు నోచుకోని పాఠశాలలను మరమ్మతులు చేయించి బాత్రూం లు నిర్మించాలని మధ్యాహ్న సమయంలో ప్యూరిఫైయర్ వాటర్ ఏర్పాటు చేయాలని విద్యార్థులకు క్రీడాలకు సమయాన్ని వేచించి క్రీడ సామాగ్రి ఇవ్వగలరని అమరచింత ఎంఈఓ భాస్కర్ సింగ్ సార్ కి ఏఐవైఎఫ్ డివైఎఫ్ఐ పిడిఎస్యు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు వినతిపత్రం పై సమస్యలతో కూడిన ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, ఏఐవైఎఫ్. జిల్లా అధ్యక్షులు టీ. రాఘవేంద్ర, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





**అమీన్పూర్: జూన్ 21 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

బీరంగూడలోని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడంలో ప్రపంచ సమాజంతో ఉత్సాహంగా చేరింది. ఈ సంవత్సరం జాతీయ ఇతివృత్తం, "ఒక భూమి, ఒక ఆరోగ్యం", దాని విద్యార్థులలో సమగ్ర శ్రేయస్సును పెంపొందించడానికి పాఠశాల యొక్క నిబద్ధతతో లోతుగా ప్రతిధ్వనించింది. ఈరోజు ఉదయం అసెంబ్లీలో, విద్యార్థులు ప్రిన్సిపాల్ శ్రీమతి డి పరిమళ, వైస్ ప్రిన్సిపాల్, శ్రీమతి లక్ష్మి నీలిమ / యోగా టీచర్ రూప, ఆటల విభాగం మార్గదర్శకత్వంలో ప్రత్యేక యోగా సెషన్‌లో పాల్గొన్నారు, రోజువారీ జీవితంలో సమతుల్యత, ఆరోగ్యాన్ని సాధించడంలో యోగా యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సును ప్రోత్సహించడానికి శక్తివంతమైన యోగా క్రమం అయిన సూర్యనమస్కారాన్ని ప్రదర్శించారు. ఈ రోజు యొక్క అధిక సానుకూల ధృవీకరణ: "నేను ప్రతిరోజూ యోగా సాధన చేసినప్పుడు, దానిని ఆరోగ్యకరమైన ఆహారంతో పోషించినప్పుడు నా శరీరం బలం, శక్తికి మూలం. ఈ ధృవీకరణను బలోపేతం చేయడానికి, పాఠశాల ఈరోజు మెనూలో ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలను చేర్చడానికి కూడా చొరవ తీసుకుంది, మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా, అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ తన విద్యార్థుల శరీరం, మనస్సు, స్ఫూర్తిని పెంపొందించడానికి, ఆరోగ్యకరమైన, ఉద్దేశపూర్వక జీవితాలను గడపడానికి వారిని శక్తివంతం చేయడానికి తన అంకితభావాన్ని పునరుద్ఘాటించింది.

# గచ్చిబౌలిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి.**



నివాస్ న్యూస్ ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా డే సందర్భంగా పెద్దలు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య ,క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు డా"వాకిటి శ్రీహరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, అనంతరం మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు యోగ గురించి చాటి చెప్పినాము కాబట్టి దీనిని ఆచరణలో పెట్టడం అనివార్యం ఈ రోజుల్లో వర్ధిల్లాలి ఉన్న మనకు వైద్యుల సహాయం లేకుండా కేవలం యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని తెలియజేస్తూ, నేను కూడా నేటి నుంచి కచ్చితంగా ప్రతిరోజు యోగా చేస్తానని ఈ సందర్భంగా అన్నారు అంతకుముందు మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ,స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ శివసేన రెడ్డి తో పాటు అంతర్జాతీయ యోగా డే సందర్భంగా పలు రకాల ఆసనాలు చేసిన గౌరవ మంత్రివర్యులు ఇట్టి కార్యక్రమంలో క్రీడలకు సంబంధించిన అధికారులు క్రీడాకారులు మరియు యువకులు నగరవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పటాన్‌చెరు రైతులకు రైతు భరోసా జమ కాకపోవడంపై మంత్రులతో కాట శ్రీనివాస్ గౌడ్ భేటీ

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి దామోదర్ రాజనర్సింహలకు వినతిపత్రం - కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్‌చెరు: జూన్ 21 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

పటాన్‌చెరు నియోజకవర్గంలో సుమారు 22,000 మంది అర్హులైన రైతులకు రైతు భరోసా నిధులు ఇప్పటికీ జమ కాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ , ఈ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ని సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "రైతులు వ్యవసాయాన్ని నమ్ముకుని తమ జీవితం కొనసాగిస్తున్నారు. ఇలాంటి సమయంలో రైతు భరోసా నిధులు అందకపోవడం చాలా బాధాకరం. పటాన్‌చెరు నియోజకవర్గంలో 22,000 మంది రైతులు 43,000 ఎకరాలకు పైగా భూమిలో సాగు చేస్తున్నారు. వీరికి నిధులు అందకపోవడం వలన విత్తనాలు, ఎరువుల కొనుగోళ్లలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి" అని వివరించారు. మంత్రులు ఈ విషయాన్ని గమనించి సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తో చర్చించి, అర్హులైన రైతులకు నిధులు వెంటనే జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా



కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ "రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్య పడకండి. నిధులు అందేవరకు, అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా వచ్చేలా కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో రైతుల పక్షాన నిలుస్తుంది.

# ఒత్తిడి కి దివ్యౌషధం యోగ



నివాస్ న్యూస్ ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాను సారం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల కాట్రేవ్ పల్లి యందు ప్రధానోపాధ్యాయులు శ్రీ నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరి దైనందిక జీవితంలో భాగస్వామ్యం అవ్వాలని, దీనివల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత ఏర్పడి అనారోగ్యం బారిన పడకుండా ఉండడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ఉపాధ్యాయులు శివకుమార్, రమేష్, ప్రవర్ధన్ రెడ్డి, పూజిత తదితరులు పాల్గొన్నారు.

# శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో యోగ డే...పాల్గొన్న బీజేపీ నాయకులు






**బొల్లారం: జూన్ 21 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో యోగ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగ డే సందర్భంగా పలు యోగాసనాలు వేసారు. పాఠశాల కరెస్పాండెంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో యోగా గురించి అవగాహన పెంచడానికి మరియు యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి యోగ ఉపయోగం పడుతుందని తెలిపారు. యోగా అంటే మనస్సు, శరీరం, ఆత్మను ఏకం చేయడం. ఇది ఒక పురాతన భారతీయ విభాగం,యోగా వశ్యత మరియు బలాన్ని పెంచుతుందని, ఇది ఏకాగ్రత మరియు స్వీయ నియంత్రణను మెరుగుపరుస్తుందని,రోజువారీ యోగా రోగనిరోధక శక్తి మరియు శక్తిని పెంచుతుంది అన్నారు. ఉపాధ్యాయులు సింహాచలం, పాఠశాల సిబ్బంది,విద్యార్థులతో పాటు స్థానిక బీజేపీ పట్టణ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సరిత, ప్రధాన కార్యదర్శి అఖిల్, శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రవాస భారతీయుడు సృజిత్ కు కృతజ్ఞతలు






**జిన్నారం: జూన్ 21 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

ప్రవాస భారతీయుడు అంబటి శ్రుజిత్ జిన్నారం మండలం పుట్ట గూడ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు కోసం తన సేవా ధర్మాన్ని చాటుకున్నాడు. అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయుడు అంబటి సృజిత్ స్ఫూర్తిదాయకంగా ముందుక వచ్చారు. పాఠశాలలో విద్యార్థుల కొరకు నెలకు రూ పదివేలు జీతంతో ఇద్దరు ఉపాధ్యాయులను తన సొంత ఖర్చులతో నియమించడంతో విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపే మహత్తరమైన అడుగు వేసారు, పిల్లల చదువుకు అండగా నిలుస్తున్న సృజిత్ సేవా భావం ఆదర్శప్రాయంగా నిలుస్తోందని స్థానికులు అభినందనలు తెలియజేసారు.

# విమానాన్ని ధ్వంసం చేస్తానని బెదిరింపు




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

బెంగుళూరు: ఎయిర్ ఇండియా విమానాన్ని ధ్వంసం చేస్తానని బెదిరించిన మహిళా డాక్టర్‌పై కేసు నమోదు చేశారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలోని క్యాబిన్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించి, విమానాన్ని ధ్వంసం చేస్తానని బెదిరించినందుకు 36 ఏళ్ల మహిళా డాక్టర్‌ను బెంగళూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి సూరత్ అంతర్జాతీయ విమానాశ్రయానికి విమానం IX2749 టేకాఫ్ కావడానికి కొన్ని నిమిషాల ముందు, మంగళవారం ఈ సంఘటన జరిగింది. డాక్టర్ బ్యాగ్‌ను మరొక సీటులో ఉంచడాన్ని క్యాబిన్ సిబ్బంది నిరాకరించి, దానిని తన సీటు దగ్గర ఉన్న ఓవర్‌హెడ్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచమని కోరారు. పైలట్ సహా సిబ్బంది ఎంత చెప్పినా వినని డాక్టర్ దురుసుగా ప్రవర్తించింది. ఈ విషయంలో జోక్యం చేసుకున్న తోటి ప్రయాణీకులపై కూడా ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. విమానాన్ని ధ్వంసం చేస్తానని ఆమె బెదిరించింది. దీంతో మహిళ ప్రవర్తన మిగిలిన ప్రయాణీకుల భద్రతకు ముప్పుగా ఉందని అధికారులు చెప్పారని మీడియా నివేదించింది

# రాజంపేట స్పెషల్ జూడిషియల్ మిజిస్టేట్ ని బ్రహ్మంగారి మఠం లో కలిసిన పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు....

ఉమ్మడి కడప జిల్లా జూన్, 21 నివాస్ న్యూస్ ప్రతినిధి:- రాజంపేట స్పెషల్ జూడిషియల్ మేజిస్టేట్ పసుపులేటి శంకర్ శ్రీ పోతులూరి బ్రహ్మేంద్ర స్వామి ఆలయం లో పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు శంకర్ తో స్వామివారి విఐపి దర్శనం చేసుకున్నారు తీర్థ ప్రసాదాలు ఆలయ కమిటీ వారు సమర్పించారు పీఠాధిపతులు మరియు ఆలయ కమిటీ వారు అక్కడ ఉన్న విశిష్టతలను తెలియజేశారు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కి ఒక అద్భుతమైన చరిత్ర అనేది ఉంది ఆక్కడికి రోజుకి వందలాదిమంది భక్తులు దైవ దర్శనానికి తరలివస్తారు పీఠాధిపతులు మరియు ఆలయ కమిటీ వారు స్పెషల్ జూడిషియల్ మేజిస్టేట్ శంకర్ కు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పివి ప్రసాద్ పసుపులేటి బ్రహ్మం పసుపులేటి



వినోద్ మరియు ఇతర భక్తులు పాల్గొన్నారు...

# ఫీజు కట్టకపోతే పరీక్ష ఫలితాల్ని వెల్లడించరా?

అమరావతి : డిగ్రీ కాలేజీలు అఫిలియేషన్, ఇతర ఫీజులు చెల్లించలేదని చెప్పి పరీక్షా ఫలితాలను నాగార్జున యూనివర్సిటీ వెల్లడించకపోవడంపై హైకోర్టు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. కాలేజీల యాజమాన్యాలు ఫీజులు చెల్లించకపోతే విద్యార్థుల ఫలితాలను వర్సిటీ ఎలా ఆపేస్తుందని ప్రశ్నించింది. దీనిపై నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఈ నెల 23న ఉదయం 10:30 గంటలకు స్వయంగా హైకోర్టు వచ్చి వివరణ ఇవ్వాలంది. ఈ మేరకు జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. ఆరో సెమిస్టర్ పరీక్షలు రాసిన 2022-25 బ్యాచ్ విద్యార్థుల పరీక్షా ఫలితాలను నాగార్జున వర్సిటీ నిలిపివేసిందంటూ ప్రకాశం జిల్లాకు చెందిన కార్తికేయ డిగ్రీ కాలేజీ, శ్రీగౌతమీ డిగ్రీ కాలేజీ, ఎస్ఎస్ఆర్ డిగ్రీ కాలేజీ, గుంటూరు జిల్లాలోని మహాత్మాగాంధీ కాలేజీ యాజమాన్యాలు పిటిషన్లు వేశాయి.

# “చరమగీతం రాజకీయ స్వార్థానికి..!

## జనగీతం పునర్జన్మిచ్చే ప్రజాధర్మ పార్టీకి..!”
## వేషాల నాయకుల మాయల ఆటలు ముగిసే వేళ. !
## ప్రజల గుండె గళంగా వినిపించేది ప్రజాధర్మమే!?
## చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు



నివాస్ న్యూస్ హైదరాబాద్ జూన్ 21

“కలమే కత్తి కావాలి మాటే మార్గదర్శి కావాలి
ఓటే ఓ ఉద్యమం కావాలి!”
అని నినదిస్తున్నాడు ప్రజల మనస్సులే చదివిన నాయకుడు చుంచు కుమార్.
“వాడు నిన్న తిట్టినవాడు ు నేడు గద్దెపై కూర్చున్నాడు!”
కలియుగ రాజకీయాల్లో శత్రువు, మిత్రుడు వేరేం కాదు.
పదవి కోసం వేషాలు మార్చిన నేతల శకం ఇది.
నిజం మాట్లాడే నాయకుడికి కాదు ు నిజం అమ్మే నాయకుడికే పదవి దక్కే కాలం ఇది.
“తల్లి పాల తాగి తల్లినే తిడే నేతలు,
అమ్మగారి ఆశీస్సులను కూడా వ్యాపార ఒప్పందంగా చూస్తున్న నేతల బతుకుబతుకులు!”
ఈ మాయాజాలంలో మామూలు ప్రజలు తమ గొంతు కోల్పోయారు
ఆ గొంతుకే ఇప్పుడు ప్రజాధర్మం రూపంలో మళ్లీ చప్పుడిస్తుంది!
“బంధాలు బూటకం – ఆత్మీయత వంచకం!”
పార్టీలు మారినవారిని పునీతులుగా ప్రకటించే పాచిపాట రాజకీయం ఇక సరిపోదు.
పదవుల కోసం బట్టలు మార్చినవాడు ప్రజల జీవితాలను మాత్రం నిశ్శబ్దంగా మింగేస్తున్నాడు.
“నీడే నీతోడు – మిగిలినవన్నీ నాటకాలే!”
“పదవిలో పాలిస్తాడేమో అన్న ఆశ ు చివరకు పాతకపు పాకులై మిగిలింది!”
చుంచు కుమార్ ప్రజల పక్షం
“ఈ రాష్ట్రంలో నాయకులు మారాలంటే కాదు – ప్రజల చైతన్యమే మారాలి!
వేశం మార్చినవాడిని నమ్మిన ప్రజలు – భవిష్యత్తును తానే తానే దహించుకుంటున్నారు.”
“ప్రజాధర్మం ఓ పార్టీ కాదు – ప్రజల అంతరాత్మ!”
“ఇది ఓటుకు అమ్ముడు పోని నాయకత్వానికి చిరునామా!”
“ఇది పదవికి పాకులేసే వ్యక్తుల ప్రదేశం కాదు ప్రజల నమ్మకానికి నిలువెత్తు ప్రతిరూపం!”
తెలంగాణ ప్రజలకు జ్ఞాపకం..!
“కష్టంలో తోడు కానివాడె, కలలోనె మిత్రుడన్నాడే వేమన!”
“చలువల మాటలకు కులగత సత్యం లేదు ు ప్రజల ఆశలకు వాస్తవ ముద్ర కావాలి!”
“పోరాడని పాలకులు ు పాడే గీతానికీ అర్హులేరు!”
ప్రజాధర్మం ప్రజల పునరుద్ధరణ శక్తి!
పల్లె గుండెలోంచి పుట్టిన పార్టీ
పేద గుండెలో పులకించిన పార్టీ
నిజాయితీ కలిగిన ప్రతి వాడికీ నిలువెత్తు వేదిక అయిన పార్టీ
ఇదే ప్రజాధర్మం!
“ఈ పార్టీకి నోట్ల అవసరం లేదు – ఓట్లలో ఉన్న నిజం చాలు!”
“ఇక్కడ ఎవడూ పెన్షన్ కోసం రాడు – ప్రజల కోసం పోరాడేందుకు వస్తాడు!”
ఓటే ఓ ఆయుధం – దాని విలువ తెలుసుకో!
“వాడు వేషాలు మార్చాడు – నువ్వు నీ విలువను మార్చవద్దు!”
“నువ్వు ఓటేస్తే ఓ దేశం దారి మళ్లుతుంది – నీ నిర్ణయం ఓ సంకేతం!”
“నేతల మాటలు మాయాజాలం – ఓటర్ల నిర్ణయం రాజ్యభారం!”
ఈ తెలంగాణ రేపటి తరానికి జ్ఞాపకంగా మిగలాలంటే
పదవులకు విలువలు లేకుండా పోయిన ఈ సమాజంలో
పదాన్ని కన్నా బాధను వినే నేతలు రావాలంటే – ఓటు ఓ కర్ర కాదు, అది ఓ సంకల్పం కావాలి!
“ప్రజాధర్మం తలచే ప్రతి క్షణం – ప్రజల పునర్జన్మకు వేదిక కావాలి!”
“ఈ పార్టీ ఓ లక్ష్యం కాదు – ఇది ప్రజలే తమ భవిష్యత్తు రాసుకునే సంధ్యాగానం!”
ఇది పాట కాదు – ఇది ప్రజల గుండె గళం!
ఇది పద్యం కాదు – ఇది ప్రజల పాద యాత్ర!
ఇది పార్టీ కాదు – ఇది ప్రజల పరిపాలన కోసం పుట్టిన నూతన శక్తి!
“ప్రజల చేతుల్లోనే రేపటి తెలంగాణ!”
“ప్రజాధర్మమే రేపటి రాజ్యాధికారం!”
జయహో ప్రజాధర్మం పార్టీ!
ఈ గళమే రేపటి చరిత్రలో తిరుగులేని గీతి అవుతుంది!
తెలంగాణ చరిత్రలో ప్రజాధర్మ పార్టీకి నిలువెత్తు స్థానం రావాల్సిందే.
మీ గళం ు మేము ముద్రించేది చరిత్రలో!
వందనం ప్రజాధర్మం!

# అనాథ పిల్లలకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేసిన విద్యుత్ ఉద్యోగులు

హనుమకొండ జిల్లా జూన్ 21 నివాస్ న్యూస్ ప్రతినిధి:– తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంఘం, కేటాచిస్ట్ సిస్టర్స్ ఆఫ్ సెయింట్ ఆన్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో కాజీపేట బాలవికాస్ ప్రాంగణంలోని దివ్య దీప్తి భవనంలో నేడు ఎల్కేజీ నుండి పీజీ చదువుతున్న 55 మంది అనాథ పిల్లల విద్యకు సంబంధించి ఒక సంవత్సరానికి సరిపడా మెటీరియల్స్ ఉచితంగా అందించే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి , ఐ. ఏ. ఎస్ గౌరవ అతిధిగా మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర గిరిజన విద్యుత్ ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ శ్రీ సీతారాం నాయక్ విచ్చేసినారు . ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి , ఐ.ఏ.ఎస్ మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రొఫెసర్ శ్రీ సీతారాం నాయక్ 55 మంది అనాథ పిల్లలకు స్టడీ మెటీరియల్స్ ను అందచేసినారు . అనంతరం సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి , ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ..... చిన్నప్పటి నుండి ధృడంగా ఒక రంగం పై ప్యాషన్ ఏర్పరుచుకొని అందుకు తగ్గట్టుగా కష్టపడి సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు . ఈ ప్రపంచంలో కష్టపడితే రానిదంటూ ఏమి ఉండదని, డా . ఏపీజే అబ్దుల్ కాలం నాకు ప్రేరణ అని అన్నారు . బాగా చదివి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని కోరారు . అనాథ పిల్లల జీవితాల్లో వికాసాన్ని నింపుతున్నారో అలాగే విద్యుత్ శాఖ ప్రతి ఇంట్లో విద్యుత్ కాంతులను నింపుతుందని అన్నారు . విద్య అందరి జీవితాల్లో వెలుగులు నింపుతుందని , వారి భవిష్యత్తుకు బంగారు బాటలువేస్తుందని పేర్కొన్నారు . ఎన్పీడీసీఎల్ ఉద్యోగులు ఎల్లపుడూ సామజిక కార్యక్రమాల్లో ముందు ఉంటారని స్పష్టం చేశారు . అలాగే ఎన్పీడీసీఎల్ పరిధిలో 16 ఎన్జీవోస్ ఆధ్వర్యంలో వసతి పొందుతున్న దాదాపు 3000 మానసిక వికలాంగులకు , వృద్ధులకు , అనాధలకు, వితంతులకు, ప్రతి నెల సహాయం చేయడం విద్యుత్ ఉద్యోగుల ఉదారతకు చిహ్నామని పేర్కొన్నారు . కష్టపడే తత్త్వం సహాయపడే గుణం , సామర్థ్యం ఎక్కువగా



విద్యుత్ అధికారుల్లో ఉంటుందని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్క అసోసియేషన్ తమకు తోచిన విధంగా సహాయపడతారని తెలిపారు . ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న మద్దతు గా నిలుస్తామని అన్నారు . తదనంతరం మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రొఫెసర్ శ్రీ సీతారాం నాయక్ మాట్లాడుతూ ..... కష్టపడి బాగా చదివి గొప్ప స్థాయికి ఎదగాలని కోరారు. మదర్ థెరిస్సా అనాధ పిల్లకు అందించిన చేసిన సేవలు గుర్తుచేసుకొని మనకు తోచిన సహాయం చేయడం అభినందనీయమని అన్నారు . లక్ష్యం వైపు గురి మాత్రమే ఉండాలని ఎటువంటి నిరాశ నిస్పృహలకు లోను కాకూడదని వ్యక్తపరిచారు . సంరక్షలుగా ఉండి మీరు ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లాలన్నలక్షాన్నికి చేరుకొని మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డైరెక్టర్లు బి. అశోక్ కుమార్ , టి . సదర్ లాల్, . టి . మధుసూదన్ , వి . తిరుపతి రెడ్డి , సీఈలు : కె . తిరుమల్ రావు , రాజు చౌహాన్ , రవీంద్రనాథ్ , తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంఘం కంపెనీ సెక్రటరీ అజ్మీర శ్రీరాం నాయక్ , అధ్యక్షులు జాటోత్ హర్జీ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్ , రాందాస్ నాయక్ , నందా రాథోడ్, అన్ని జిల్లాల అధ్యక్ష , కార్యదర్శులతో పాటు , ట్రేడ్ యూనియన్ నాయకులు , అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై అన్నింటికీ ఒకటే ఎమర్జన్సీ నెంబర్ కొత్త నెంబర్ ఇదే

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21

దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ప్రభుత్వం ఒక టోల్ ఫ్రీ నెంబర్ తీసుకొచ్చింది. ఎమర్జెన్సీ సేవల కోసం ఒకే టోల్‌ఫ్రీ నంబర్ – 112ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇప్పటి వరకు పోలీస్ సహాయం (100), అంబులెన్స్ (108), మహిళల భద్రత (181).. బాలల హక్కుల పరిరక్షణ (1098), ప్రకృతి విపత్తుల (1077) వంటి విభిన్న సేవల కోసం వేర్వేరు నంబర్లను ప్రజలు ఉపయోగించేవారు. అయితే ఇప్పుడు వీటి స్థానంలో ఒక్కటే నంబర్ – 112 కొనసాగనుంది. ఈ మార్పుతో అన్ని అత్యవసర సేవలకు వేగంగా.. సమర్థవంతంగా స్పందించేందుకు ఏర్పాట్లు చేశారు. తెలంగాణ డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. ఇప్పటి నుంచి రాష్ట్రంలో 112 నంబర్‌ను యాక్టివ్ మోడ్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. 112 నంబర్‌కు ఫోన్ చేయగానే, కాల్ కేంద్రం లొకేషన్‌ను జీపీఎస్ ఆధారంగా ట్రాక్ చేసి.. సంబంధిత పోలీస్ స్టేషన్, అంబులెన్స్ లేదా ఫైర్ సర్వీసులకు సమాచారం పంపుతుంది. అత్యవసర పరిస్థితుల్లో రిస్పాన్స్ టైమ్‌ను గణనీయంగా తగ్గించేందుకు అవసరమైన మౌలిక వసతులు, టెక్నాలజీ టూల్స్‌తో వ్యవస్థను అప్‌గ్రేడ్ చేశారు. కాల్‌కు స్పందించడానికి ప్రత్యేకంగా ట్రెయిన్డ్ సిబ్బంది 24/7 విధులలో నియమితులయ్యారు. ఆండ్రాయిడ్ లేదా iOS స్మార్ట్‌ఫోన్లలో ప్యానిక్ బటన్ని నొక్కినట్లయితే వెంటనే 112కు కాల్ అవుతుందని స్పష్టం చేశారు. అలాగే 112 India Appను డౌన్‌లోడ్ చేసుకుని, రిజిస్టర్ చేసుకున్నట్లయితే... ఒకే టచ్‌తో పోలీసులు, అంబులెన్స్, ఫైర్ సేవలు అందుబాటులోకి వస్తాయి. మహిళల కోసం ప్రత్యేకంగా SOS ఫీచర్లు, ఫేక్ కాల్ సిస్టమ్ వంటి భద్రతా ఫీచర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. మరోవైపు స్కూళ్లు, కాలేజీలు, కమ్యూనిటీ హాల్స్ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియా, పత్రికలు, టీవీ చానళ్లలో ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ అవగాహన వాహనాల ద్వారా సమాచారాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు.

One India, One Emergency Number 112

# తెలంగాణ గవర్నమెంట్ గుడ్‌న్యూస్ డయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్లు మంజూరు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21

యాలసిస్ పేషెంట్లకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. మే మాసంలో 4021 మంది డయాలసిస్ పేషెంట్లకు పెన్షన్లు మంజూరు చేసింది. డయాలసిస్ పేషెంట్లకు నెలకు రూ.2016 మంజూరు చేస్తూ.. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ హయంలో కేవలం 4011 మందికి మాత్రమే డయాలసిస్ పేషెంట్లకు ఆసరా పింఛన్ వచ్చేదని కాంగ్రెస్ ప్రభుత్వం పేర్కొంది. ఒక్క మే మాసంలోనే అంతకు మంచి పెన్షన్లు మంజూరు చేసినట్లు పేర్కొంది. మంత్రి సీతక్క చొరవతో నూతన లబ్ధిదారుల ఎంపిక జరిగింది. మొదటగా డయాలసిస్ పేషెంట్లకు పిన్షన్లు మంజూరు చేసిన ప్రభుత్వం.. త్వరలో హెచ్‌ఐవీ పేషెంట్లకు కూడా అందించాలని నిర్ణయించింది. తమకు పెన్షన్లు మంజూరు చేయాలని ఇప్పటికే 13 వేల మంది హెచ్‌ఐవీ బాధితులు దరఖాస్తులు చేసుకున్నారు. త్వరలో అన్ని



రకాల నూతన పెన్షన్ దారులను ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆర్థిక శాఖ అనుమతులు కోరింది. అనుమతులు రాగానే నూతన పెన్షన్లు అందించనున్నారు. ఇప్పటికే పెన్షన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం నెలకు రూ.993 కోట్లు ఖర్చు చేస్తోంది.

# అర్ధరాత్రి బియ్యం సరుకులు అందజేసిన ఎమ్మార్వో రేషన్ షాప్ డీలర్.

జగ్గయ్యపేట , నివాస్ న్యూస్ జూన్ 21,

ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అనే విధానంతో ఎప్పటికప్పుడు సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ప్రజల ముందుకు తీసుకొస్తుంటే కొంతమంది పాత విధానం మానుకొనని డీలర్లు మేము ఆడిందే ఆట పాడిందే పాట అనే విధానంగా వారి యొక్క పంపిణీ విధానం కొనసాగిస్తున్నారు. జగ్గయ్యపేట మండలం బూధవాడ గ్రామంలో ఓ వికలాంగుని ఆవేదనను నివాస్ న్యూస్ తెలుగు దినపత్రిక ఆ వికలాంగుని మనోవేదనను ప్రచురితం చేయగా స్పందించిన జగ్గయ్యపేట మండల తాసిల్దార్ హుటాహుటిన బూ ధవాడ గ్రామానికి వెళ్లి డీలర్ ను తోడుకొని ఆ వికలాంగునికి సరుకులు అందజేయడం కోస మెరుపు. అక్రమార్కులు, అవినీతిపరుల భరతం పడుతున్న పలువురు



అభినందనలు తెలిపారు.

# బ్రెజిల్‌లో ఎయిర్ బెలూన్ ప్రమాదం.. 8 మంది మృతి,

బ్రెజిల్ : బ్రెజిల్‌లోని ప్రైయా గ్రాండే పట్టణంలో శనివారం జరిగిన ఎయిర్ బెలూన్ ప్రమాదంలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 13మంది గాయపడ్డారు. 21మందితో ప్రయాణిస్తున్న ఈ బెలూన్ గాల్లో ఉండగానే మంటలు చెలరేగాయి. దీంతో, వేగంగా నేలను ఢకొట్టింది. ఈ దృశ్యాలను స్థానికులు ఫోన్లలో వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. రాష్ట్ర గవర్నర్ జోర్గిన్హో మెల్లో మీడియాతో మాట్లాడుతూ ప్రైయా గ్రాండే పట్టణం ప్రముఖ పర్యాటక ప్రాంతమని, ఎయిర్ బెలూన్ రైడ్స్‌కు ప్రసిద్ధమైన ప్రాంతంలో ఈ ఘటన జరగటం దురదృష్టకరమని అన్నారు.

# కడప కమిషనర్‌తో సహా ఏడుగురికి షోకాజ్ నోటీసులు



నివాస్ న్యూస్ ప్రతినిధి

కడప :చట్టపరమైన విధులను ఉద్దేశపూర్వకంగా విస్మరించడంపై జిహెచ్ఎంసి చట్టం–1955 సెక్షన్ 88 కింద హైకోర్టు ఆదేశాలను సైతం పాటించని కడప కార్పొరేషన్ కమిషనర్ సహా ఏడుగురు అధికారులకు మేయర్ కె.సురేష్‌బాబు శనివారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వీరిలో కమిషనర్ ఎన్.మనోజ్‌రెడ్డి, అడిషనల్ మున్సిపల్ కమిషనర్ రాకేష్ చంద్ర, కార్పొరేషన్ సెక్రటరీ రాజశేఖర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ చెన్నకేశవరెడ్డి, సిటీప్లానర్ వై. వెంకటరమణ, హెల్త్ ఆఫీసర్ ఎం.చంద్రశేఖర్, రెవెన్యూ ఆఫీసర్ కన్నయ్య ఉన్నారు. వారం రోజుల్లో లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని, సంతృప్తి కరమైన సమాధానం లభించని నేపథ్యంలో జిహెచ్ఎంసి చట్టాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవడంతోపాటు కోర్టు ధిక్కార చట్టం– 1971 వర్తించే విధంగా చట్టపరమైన చర్యలు అమలవుతాయని నోటీసులో పేర్కొన్నారు. ఈనెల 20న కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాలు ముంగిట నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి ఎందుకు ఆటంకం కలిగించారో చెప్పాలని వివరణ కోరారు. చట్టపరమైన బాధ్యతలను నిర్వహించక పోవడంతోపాటు న్యాయపరమైన ఆదేశాలను ఎందుకు పాటించలేదని ప్రశ్నించినట్లు తెలిపారు. జిహెచ్ఎంసి–1955 యాక్టులోని సెక్షన్–88 ప్రకారం మేయర్‌కు గల అధికారాల మేరకు నోటీసులు జారీ చేశామని పేర్కొన్నారు.

# పనామాలో కార్మికుల 50 రోజుల జాతీయ సమ్మె

నివాస్ న్యూస్ ప్రతినిధి

పనామా : పనామాలో తమ హక్కుల కోసం కార్మికులు సమ్మెబాట పట్టారు. సమ్మె శనివారం నాటికి 50వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం అపరేషన్ ఒమేగా పేరుతో అణచివేతకు దిగినా కార్మికులు సమ్మెను కొనసాగిస్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, వ్యవసాయ కార్మికులు, వైద్యులు, ఆదివాసీ ప్రజలు సమ్మెకు మద్దతుగా పాల్గొంటున్నారు. ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరుపుతుండటంతోపాటు నిర్బంధాన్ని కొనసాగిస్తోంది.

సమ్మె ఎందుకు?

పనామా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సంస్కరణలను కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వీటివల్ల రిటైర్డ్ బెనిఫిట్స్ నష్టపోతామని, ప్రైవేటీకరణ వల్ల భద్రత లేకుండా పోతుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమెరికాతో భద్రతా ఒప్పందంలో భాగంగా నాలుగు సైనిక స్థావరాలకు అనుమతించే ప్రతిపాదనను కార్మికులతోపాటు సామాన్య ప్రజలూ వ్యతిరేకిస్తున్నారు. అమెరికా పనామా కాలువపై కన్నేసిందని, స్వాధీనానికి ప్రయత్నిస్తుందని కార్మికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అరటి తోటల కార్మికుల డిమాండ్స్‌లో కొన్నింటిని ప్రభుత్వం అంగీకరించింది. తొలగించిన కార్మికులను తిరిగి తీసుకుంటామని, సబ్సిడీలను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ సందర్భంగా అరటి కార్మికుల యూనియన్ నాయకుడు ఫ్రాన్సిస్కో స్మిత్ మాట్లాడుతూ మిగతా డిమాండ్లను సాధించుకునేందుకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదోళ్ల సొంతింటి కల సాకారం..

బెజ్జూర్ మండలం అధ్యక్షులు. బుస శంకర్ యాదవ్...





బెజ్జూర్ మండలం పరిధిలోని మార్తిడి, లంబాడిగూడ గ్రామలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలోముగ్గులు, మార్టిడిలో 22మందిఇందిరమ్మ ఇండ్ల లబ్ది దారుల పత్రాలు లంబాడిగూలో 7గురి కి,, అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని మండలం అధ్యక్షులు శంకర్ యాదవ్ అన్నారు. నిరుపేదల సొంతంటి కల సాకారం ప్రజా ప్రభుత్వ యొక్క లక్ష్యం అని.ఇందులో ఎవరైనా దళారులు చేతివాటం ప్రయోగిస్తే కఠినచర్యలు ఉంటాయని అని హెచ్చరించారు. ఇండ్లు లేని ప్రతి నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తాం అని దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలోకార్యదర్శి గురూదాస్,, ఏ ఈ సాహిల్ మహ్మద్. డైరెక్టర్ ఆత్రం రాజన్న, మండలం అధ్యక్షులు బుస శంకర్ యాదవ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు.ఉమ్మేరా లింగయ్య, కమల, దుర్గయ్య, వాజీద్,బీమక్కా, కవిత దూపం.కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# డయాలసిస్ పేషంట్లకు తెలంగాణ ప్రభుత్వం చేయుత పెన్షన్లు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21 మే మాసంలో 4021 మంది డయాలసిస్ పేషంట్లకు పెన్షన్లు మంజూరు చేసిన సర్కార్ డయాలసిస్ పేషంట్లకు నెలకు రూ.2016 మంజూరు త్వరలో హెచ్.ఐ.వి పేషంట్లకు కూడా చేయుత పెన్షన్లు పెన్షన్ల కోసం 13 వేల మంది బాధితుల దరఖాస్తు త్వరలో అన్ని రకాల పెన్షన్దారులను ఎంపిక చేసే ఛాన్స్ ఆర్థికశాఖ అనుమతి రాగానే నూతన పెన్షన్లు పెన్షన్ల కోసం నెలకు రూ.993 కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం.

Cheyutha - District wise Dialysis New Sanctions Report

| Sl.No. | DISTRICT | Sanctioned upto April, 2025 | Sanctioned in May, 2025 | Total Sanctioned |
|---|---|---|---|---|
| 1 | Adilabad | 75 | 78 | 153 |
| 2 | Bhadradri-Kothagudem | 111 | 156 | 267 |
| 3 | Hanumakonda | 59 | 136 | 195 |
| 4 | Hyderabad | 803 | 45 | 848 |
| 5 | Jagtial | 83 | 117 | 200 |
| 6 | Jangaon | 64 | 74 | 138 |
| 7 | Jayashankar-Bhupalpally | 19 | 34 | 53 |
| 8 | Jogulamba-Gadwal | 57 | 67 | 124 |
| 9 | Kamareddy | 101 | 93 | 194 |
| 10 | Karimnagar | 118 | 159 | 277 |
| 11 | Khammam | 129 | 156 | 285 |
| 12 | Komarabheem-Asifabad | 32 | 76 | 108 |
| 13 | Mahabubabad | 71 | 85 | 156 |
| 14 | Mahabubnagar | 109 | 95 | 204 |
| 15 | Mancherial | 64 | 116 | 180 |
| 16 | Medak | 80 | 84 | 164 |
| 17 | Medchal-Malkajgiri | 339 | 366 | 705 |
| 18 | Mulugu | 12 | 30 | 42 |
| 19 | Nagarkurnool | 74 | 94 | 168 |
| 20 | Nalgonda | 186 | 248 | 434 |
| 21 | Narayanpet | 49 | 65 | 114 |
| 22 | Nirmal | 50 | 72 | 122 |
| 23 | Nizamabad | 155 | 210 | 365 |
| 24 | Peddapalli | 83 | 114 | 197 |
| 25 | Rajanna-Sircilla | 66 | 68 | 134 |
| 26 | Rangareddy | 320 | 365 | 685 |
| 27 | Sangareddy | 139 | 141 | 280 |
| 28 | Siddipet | 103 | 146 | 249 |
| 29 | Suryapet | 97 | 161 | 258 |
| 30 | Vikarabad | 93 | 88 | 181 |
| 31 | Wanaparthy | 47 | 61 | 108 |
| 32 | Warangal | 123 | 90 | 213 |
| 33 | Yadadri-Bhuvanagiri | 100 | 131 | 231 |
| | Grand Total | 4011 | 4021 | 8032 |

# రాష్ట్రంలో మరో లగచర్ల తరహా సంఘటన

మహిళల బట్టలు చింపేసి, వారిపై దాడి చేసిన ఫారెస్ట్ అధికారులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ జూన్ 21**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ఇరవైండి గ్రామ పరిధిలో గిరిజనులపై దాడి చేసిన ఫారెస్ట్ అధికారులు 30 ఏళ్ళుగా సాగు చేసుకుంటున్న పోడు భూమిని లాక్కోవడానికి జేసీబీలతో వచ్చిన ఫారెస్ట్ అధికారులను అడ్డుకున్న గిరిజనులు దీంతో మా భూములు లాక్కోవొద్దని వేడుకున్న గిరిజనులపై, విచక్షణారహితంగా దాడి చేసిన ఫారెస్ట్ అధికారులు


# తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా వచ్చే వారం షెడ్యూల్ ప్రకటన




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. వచ్చే వారంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడనుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే మంత్రులతో సమావేశమై, ఎన్నికల సన్నాహాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనవసర ప్రకటనలు లేకుండా, పూర్తి స్థాయిలో సిద్ధమవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికలు గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లతో పాటు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లకు కూడా జరగనున్నాయి. రైతు భరోసా పథకం కింద నిధుల జమ చేసే ప్రక్రియ పూర్తయిన వెంటనే అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుందని సమాచారం. ఈ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ఓటర్ల మద్దతు సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాక, బీసీ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటిస్తూ, ఎన్నికలకు ముందు రిజర్వేషన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఓటర్ల మనోగతాన్ని ప్రతిబింబించే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (టీఎస్ఈసీ) ఇప్పటికే ఎన్నికల సన్నాహాలను దాదాపు పూర్తి చేసింది. 70,000 బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేయడంతో పాటు, ఓటరు జాబితాలు, పోలింగ్ స్టేషన్‌ల వివరాలను ఖరారు చేసింది. రాష్ట్రంలో 12,815 గ్రామ పంచాయతీలు, 1.14 లక్షల వార్డులతో పాటు 538 జడ్పీటీసీ, 5,817 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా మారనున్నాయని, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య తీవ్ర పోటీ నెలకొనే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# సుదీర్ఘ కాలం గా సైంటిస్టులు హెచ్ఐవీ పై చేసిన పరిశోధన లో చివరకు కీలక మలుపు వచ్చేసింది టీకా!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21**

హెచ్ఐవీ నివారణకు 'లెనకాపవిర్' (యెజ్టుగో) ఇంజెక్షన్‌కు అమెరికా ఎఫ్డీఏ ఆమోదం ఏడాదికి రెండుసార్లు తీసుకుంటే 99.9 శాతం రక్షణ కల్పిస్తుందని వెల్లడి రోజువారీ మాత్రల అవసరం లేకుండా హెచ్ఐవీని సమర్థంగా నిరోధించే అవకాశం క్లినికల్ ట్రయల్స్‌లో అద్భుత ఫలితాలు, ట్రువాడా మాత్రల కంటే మెరుగని నిర్ధారణ హెచ్ఐవీ మహమ్మారిపై దశాబ్దాలుగా సాగుతున్న పోరాటంలో ఒక కీలకమైన ముందడుగు పడింది. హెచ్ఐవీని సమర్థవంతంగా నిరోధించగల సరికొత్త దీర్ఘకాలిక ఔషధం 'లెనకాపవిర్' (బ్రాండ్ పేరు: యెజ్టుగో)కు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్డీఏ) ఆమోదం తెలిపింది. ఏడాదికి కేవలం రెండు ఇంజెక్షన్లు తీసుకోవడం ద్వారా హెచ్ఐవీ నుంచి దాదాపు పూర్తిస్థాయిలో రక్షణ పొందవచ్చని తేలడం ప్రపంచవ్యాప్తంగా ఆశలు రేకెత్తిస్తోంది. ప్రస్తుతం హెచ్ఐవీ నివారణకు ప్రీ-ఎక్స్‌పోజర్ ప్రొఫైలాక్సిస్ (ప్రెప్)గా పిలిచే మందులు దశాబ్దాలుగా అందుబాటులో ఉన్నప్పటికీ, రోజూ మాత్రలు వేసుకోవాల్సి రావడం చాలా మందికి ఇబ్బందికరంగా మారింది. అయితే, క్రమశిక్షణ లోపం వల్లే వాటి ప్రభావం పరిమితంగా ఉంటోంది. ఇప్పుడు యెజ్టుగో టీకాను బ్రేక్ త్రూగా భావించవచ్చు. ఈ ఔషధంపై గిలియడ్ రెండుసార్లు నిర్వహించిన క్లినికల్ ట్రయల్స్‌లోనూ మంచి ఫలితాలు వచ్చాయి. ఒకదాంట్లో వందకు 100 శాతం ఫలితాలు రాగా, రెండో దాంట్లో 99.9 శాతం ఫలితాలు కనిపించాయి. అయితే, ఇంజెక్షన్ తీసుకున్న ప్రదేశంలో నొప్పి, తలనొప్పి, వికారం వంటి కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ కనిపించినట్లు నివేదికలు తెలిపాయి. ధరపై ఆందోళనలు.. అందరికీ అందుబాటులోకి వస్తుందా? లెనకాపవిర్ టీకా అద్భుతమైన ఫలితాలు సాధించినప్పటికీ ఈ ఔషధం ధర ఎక్కువగా ఉండొచ్చన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతంలో, ప్రతి రెండు నెలలకు ఒకసారి ఇంజెక్షన్ ద్వారా తీసుకునే కాబోటెగ్రావిర్ అనే మరో హెచ్ఐవీ నివారణ మందు వార్షిక ఖర్చు పదివేల డాలర్లలో ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. ఇప్పుడీ లెనకాపవిర్ ప్రస్తుత ధర సంవత్సరానికి 39,000 డాలర్లుగా ఉంది. అయితే, నివారణ కోసం వాడినప్పుడు ఈ ధర తగ్గుతుందని భావిస్తున్నారు.

# మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి కి వినతి పత్రం

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి భవనాన్ని పునరుద్ధరించాలి, దామల సత్యం టి ఎస్ ఎస్ ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**



ఈరోజు సెక్రటేరియట్లో మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ని కలిసి ఖమ్మం జిల్లా అంబేద్కర్ భవనం కొత్తగా నిర్మించాలి అన్ని హంగులతో నిర్మించాలని తెలంగాణ సోషలి స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మంత్రిగారు సానుకూలంగా స్పందించి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు రాష్ట్ర అధ్యక్షులు సర్వయ్య ,విద్యార్థి నాయకులు వెంకట్ ,మహేష్ ,సత్యం ,స్వామి తదితరులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ నేత గోవర్ధన్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో తెలంగాణ మార్గదర్శకుడు, విశ్వవిద్యాలయ విద్యావేత్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. జయశంకర్ గారి త్యాగాలను, తెలంగాణ ఉద్యమానికి అందించిన విలువైన సేవలను ఆయన గుర్తుచేశారు. విద్యారంగం నుండి ఉద్యమం వరకు అందరి హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తిగా కొనియాడారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలులు సమర్పించి నివాళు లు అర్పించారు. కార్యక్రమంలో మంద భాస్కర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మొగులయ్య, కొత్తపల్లి మల్లేష్ గౌడ్ కుమ్మరి ఆంజనేయులు, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, సత్యనారాయణ, భాస్కర్, చంద్రారెడ్డి, ఆంజనేయులు, బీరప్ప, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఏడేళ్ల బాలికపై లైంగికదాడికి పాల్పడ్డ మైనర్



**మహబూబ్ నగర్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 21**

మహబూబ్ నగర్ – జడ్చర్లలో తల్లితో కలిసి కట్టెల కోసం వెళ్లిన ఏడేళ్ల బాలికపై పదహారేళ్ల బాలుడు లైంగికదాడి బాలికను పొదల్లోకి లాక్కెళ్లి నోట్లో గుడ్డలు కుక్కి దారుణానికి ఒడగొట్టి.. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించిన బాలుడు కడుపునొప్పితో బాధపడుతున్న బాలికను ఆసుపత్రికి తీసుకెళ్లగా అసలు విషయం బయటపడడంతో పోలీసులులకి ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు బాలుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

# గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగ వేడుకల్లో విషాదం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21**

యోగ కార్యక్రమం పూర్తి అయ్యాక టిఫెన్ కోసం ఒక్కసారిగా వెళ్లిన విద్యార్థులు. వివిధ పాఠశాల , కలశాలల నుండి గచ్చిబౌలి స్టేడియానికి విద్యార్థులు. గేట్ 2 దగ్గర ఉద్రిక్తత తొక్కిసలాటలో ఒక అమ్మాయి అపస్మారక స్థితిలో పడిపోయింది అంబులెన్స్ లో హాస్పిటల్ కి తరలింపు

# రేవంత్ రెడ్డి పై హరీష్ రావు ఫైర్

**నాట్లకు నాట్లకు రైతుబంధు వేసిన కెసిఆర్**
**ఓట్లకు ఓట్లకు వేసిన రేవంత్ రెడ్డి**
**ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అన్ని పథకాలకు కోతలు**
**రైతు రాజ్యం కేసీఆర్ ది బేడీలు రాజ్యం రేవంత్ సర్కార్ ది**
**బిఆర్ఎస్ హయ0 లో 24 గంటల నాణ్యమైన విద్యుత్‌లిరేవంత్ హయం లో**
**కరెంటు కోతలు కాలుతున్న మోటార్లు పేలుతున్న ట్రాన్స్ఫార్మర్లు రైతులకు రైతు భరోసా**
**నిధులు వేయకపోవడం దారుణం**
**స్థానిక ఎలక్షన్లో రైతులు వాతలు పెట్టడం ఖాయం**





**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21**

రైతులకు నిధులు వెంటనే విడుదల చేయాలి లేదంటే రింగ్ రోడ్డును స్తంభింప చేస్తాం 2 లక్షల మందితో వంట వార్పు చేస్తాం జిన్నారం రైతు మహాధర్నా సభలో హాట్ హాట్ గా మాట్లాడిన తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి జయరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు పటాన్చెరు ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి జిన్నారం వెంకన్న గుమ్మడిదల గోవర్ధన్ రెడ్డి బొల్లారం బాల్ రెడ్డి పటాన్చెరు మెట్టు కుమార్ యాదవ్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పటాన్చెరు నియోజకవర్గం

బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింద ఆదిరామకృష్ణ జిన్నారం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

**క్వారీ యజమానిని బెదిరించారనేది ప్రధాన ఆరోపణ**
**శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న వరంగల్ పోలీసులు**
**అనంతరం విచారణ నిమిత్తం వరంగల్‌కు తరలింపుబీఎన్ఎస్ సెక్షన్ల కింద పలు కేసులు నమోదు**


**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. హుజూరాబాద్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఒక క్వారీ యజమానిని బెదిరించారన్న ఆరోపణలపై ఆయనపై ఈ చర్యలు తీసుకున్నారు వివరాల్లోకి వెళితే. కౌశిక్ రెడ్డిపై క్వారీ యజమానిని బెదిరించినట్లుగా ఆరోపణలు రావడంతో వరంగల్ సుబేదారి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో శనివారం ఆయనను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అనంతరం తదుపరి విచారణ నిమిత్తం కౌశిక్ రెడ్డిని వరంగల్‌కు తరలించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు సమాచారం. ముఖ్యంగా బీఎన్ఎస్ సెక్షన్ 308(2), 308(4) మరియు 352 కింద ఆయనపై



అభియోగాలు మోపినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు పోలీసుల విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ అరెస్ట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# జనసంద్రమైన విశాఖ సాగరతీరం





**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 21**

ఆంధ్రప్రదేశ్ విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో నిర్వహిస్తున్న 'యోగాంధ్ర' కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు చేరుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి ఔత్సాహికులు బీచ్ రోడ్డుకు తరలివస్తున్నారు. ప్రజలను తరలించేందుకు ఉ.3 గంటల నుంచే బస్సులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే యోగాంధ్రలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆర్కే బీచ్‌లోని ప్రధాన వేదికకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు చేరుకున్నారు.

# గుండాల అల్లపల్లి మండలంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ జూన్ 21 పినపా నియోజకవర్గం-గుండాల మండలం. అళ్లపల్లి మండలం పర్యటన లో లబ్ది దారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన,నూతన రోడ్ల,నూతన పంచాయితీ భవనం,కస్తూర్భా గాంధీ బాలికల హాస్టల్ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాల ఓపెనింగ్ కు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం. వేంకటేశ్వర్లు ,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు- బలరాం నాయక్ జిల్లా కలెక్టర్ .జితేష్ వి.పాటిల్ ,భద్రాచలం ఐ టి డి ఏ పి



.రాహుల్ ఎస్ పి. రోహిత్ రాజు ,డీసీసీబి డైరెక్టర్ తుళ్లూరు శ్రీ. బ్రహ్మయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి .బి అయోధ్య ,అళ్లపల్లి- గుండాల మండల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న "బట్టా విజయ్ గాంధీ"-మాజీ జెడ్పీటీసీ-పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు

# కేసులు కొట్టేయండి.. జర్నలిస్ట్ కృష్ణంరాజు

అమరావతి : రాజధాని అమరావతిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని చెప్పి తనపై పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, ఎన్‌టిఆర్ కమిషనరేట్, పటమట పోలీసులు నమోదు చేసిన కేసుల్ని కొట్టేయాలంటూ జర్నలిస్ట్ వివిఆర్ కృష్ణంరాజు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కావాలని తనపై వేర్వేరు కేసులు నమోదు చేస్తున్నారని, నేరం చేసినట్లు ప్రాథమిక ఆధారాలు లేకపోయినా కేసులు పెడుతున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా చేయలేదన్నారు. మహిళా సెక్స్ వర్కర్ల గణాంకాల ప్రస్తావన చేసే క్రమంలో ఆ వ్యాఖ్యలు చేసినట్లు, ఎవరినీ కించపర్చాలనే ఉద్దేశం తనకు లేదని వివరించారు.

## వివాహేతర సంబంధం వ్యక్తిని చెట్టుకు కట్టేసికొట్టి చంపేసిన వ్యక్తులు



**నల్గొండ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 21**

నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం, నోముల గ్రామంలో దారుణం నర్సింగ్ జానయ్య (34) అనే వ్యక్తిని కొందరు చెట్టుకు కట్టేసి దారుణంగా కొట్టడంతో తీవ్ర గాయాలు జానయ్యను నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా. మార్గమధ్యంలో మృతి ఈ ఘటనకు వివాహేతర సంబంధమే కారణం అయి ఉంటుందని భావిస్తున్న పోలీసులుపూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని తెలిపిన పోలీసులు


## వజ్రం దొరికితే అతడు ఏం చేశాడో తెలిస్తే ఆశ్చర్యపోతారు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 21**

అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలోని ప్రసిద్ధ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ హుండీ నుంచి 1.39.6 క్యారెట్ల ముడి వజ్రం బయటపడింది. అంతేకాకుండా వజ్రంతో పాటు ఒక ఉత్తరం కూడా లభించింది. ఆ ఉత్తరంలో దాత తనకు ఈ వజ్రం దొరికిందని, అది నిజమైనదని పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతే స్వామివారికి సమర్పిస్తున్నానని పేర్కొన్నారు. అంతేకాదు, ఈ వజ్రాన్ని స్వామివారి అలంకరణ ఆభరణాల తయారీకి వినియోగించాలని కోరారు. ఈ సమాచారం అందుకున్న దేవాదాయ శాఖ తనిఖీ అధికారి జనార్దన్, కార్యనిర్వహణాధికారి కొండారెడ్డిల సమక్షంలో వజ్రాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు రవిస్వామి వద్దకు అప్పగించారు. ఈ సందర్భంగా అధికారులు దాత చేసిన ఆత్మీయ సమర్పణను ప్రశంసించారు. హుండీ లెక్కింపు పూర్తయిన అనంతరం ఈ వివరాలను అధికారికంగా ధృవీకరించారు. ఆలయానికి ఈ రకమైన సమర్పణలు స్వామివారి పట్ల భక్తుల విశ్వాసానికి దృఢత చేకూరుస్తున్నాయని దేవాదాయ శాఖ అధికారులు వ్యాఖ్యానించారు. కాగా 1.39.6 క్యారెట్ల ముడి వజ్రం విలువ.. దాని నాణ్యత ఆధారంగా, సుమారు రూ 70 లక్షలు నుండి రూ 2 కోట్లు ఉండే అవకాశం ఉందని వజ్రాల వ్యాపారులు చెబుతున్నారు.

## శాతవాహన ఫార్మసీ కళాశాలలో నూతన తరగతిగది భవన శంకుస్థాపన




**కరీంనగర్, నివాస్ న్యూస్ జూన్ 21**

శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలోని మానేరు డ్యాం పక్కన ఉన్న విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాలలో నూతన తరగతి గదుల భవన నిర్మాణం కొరకు 22వ తారీకున(ఆదివారం) ఉదయం 9:30 కు శంకుస్థాపన రాష్ట్ర రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ చే జరపడానికి ముహూర్తం నిర్ణయించారు. ముఖ్య అతిథులుగా కేంద్ర హోమ్ శాఖాసహాయమాత్యులు బండి సంజయ్ కుమార్, జిల్లా ఇన్చార్జి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వికలాంగుల శాఖామాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర మంత్రులు, జిల్లాలోని ఎం ఎల్ ఏలు, శాసన మండలి సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొనన్నట్టు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్ తెలిపారు. ఫార్మసీ కళాశాలకు ఎం.ఫార్మసీ మంజూరు కావడం, ఇప్పటికే ఉన్న పాత తరగతి గదుల మరమ్మత్తులు చేసినా సరిపోని నేపథ్యంలో నూతన తరగతి భవన నిర్మాణం కొరకు పిఎం ఉష నిధుల కింద 7 కోట్ల 28 లక్షల వ్యయంతో తరగతి గదుల నిర్మాణాన్ని చేపట్టనున్నారని దీనితో ఫార్మసి కళాశాలలో తరగతి గదుల కొరత తీరుతుందని తెలియజేశారు. అంతేకాకుండా ఫార్మసి కళాశాల ప్రహరీ గోడ కొరకు విశ్వవిద్యాలయ అంతర్గత నిధుల నుండి 2కోట్ల 85 లక్షలతో నిర్మాణం చేపట్టనున్నట్టు ఆయన తెలియజేశారు.

## చంద్రబాబు నేతృత్వంలో యోగాంధ్ర అద్భుతంగా నిర్వహించారు చంద్రబాబు





**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 21**

ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేసేందుకు చంద్రబాబు పవన్ కళ్యాణ్ ముందుండి చొరవ చూపారు. మంత్రి నారా లోకేష్ కృషిని ప్రత్యేకంగా అభినందిస్తున్నా. యోగాంధ్రపై అన్నివర్గాల్లో నారా లోకేష్ చైతన్యం కల్పించారు. యోగాంధ్ర కార్యక్రమంపై నారా లోకేష్ చాలా కృషి చేశారు

## విద్యుత్ ఉద్యోగులకు డి ఎ ప్రకటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21**

విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి దిక్సూచి కావాలి భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలి ప్రభుత్వం, విద్యుత్ సిబ్బంది ఒక ఆదర్శ కుటుంబంవిద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు శాతం డి ఏ 71,417 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం పెంచిన డీఏ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి భట్టి విక్రమార్క

## ఎమ్మార్వోకు లంచం ఇస్తూ వీడియో రికార్డ్ చేసిన రైతు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ జూన్ 21 7 వేలే ఇస్తావా ? ఇంకొక వెయ్యి రూపాయలు ఇవ్వు అంటూ రైతును లంచం అడిగిన ఎమ్మార్వో రాజారావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం నెల్లిపాక గ్రామానికి చెందిన రైతు తన పాస్ బుక్ లో భూ పట్టా పేరు మార్చడానికి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లగా, లంచం డిమాండ్ చేసిన ఎమ్మార్వో రైతు వీడియో రికార్డ్ చేస్తున్నాడని తెలియక 7 వేలే ఇస్తారా, ఇంకో వెయ్యి రూపాయలు ఇవ్వండి అంటూ లంచం అడిగిన ఎమ్మార్వో



## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి 14 రోజుల రిమాండ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21**

14 రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చిన న్యాయమూర్తి ఖమ్మం సబ్ జైల్ తరలించనున్న పోలీసులు

## సంచలనం సృష్టించిన ఆయేషా మీరా కేసులో ముగిసిన సీబీఐ విచారణ

### 2007లో జరిగిన అయేషా మీరా హత్యాచార ఘటన
### తొలుత సత్యంబాబును దోషిగా తేల్చి శిక్ష విధించిన ట్రయల్ కోర్టు
### సత్యంబాబును నిర్దోషిగా తేల్చిన హైకోర్టు
### హైకోర్టు ఆదేశాలతో విచారణ జరిపిన సీబీఐ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 21**

హైకోర్టులో దర్యాప్తు తుది నివేదికను సమర్పించిన సీబీఐ తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో సీబీఐ అధికారుల విచారణ ముగిసింది. ఏడు సంవత్సరాలుగా సీబీఐ అధికారులు ఈ కేసు దర్యాప్తును కొనసాగించారు. 2018లో ఈ కేసును పునఃవిచారణ చేయాలని ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో పురోగతి లేదని హైకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించింది. విచారణను ముగించిన సీబీఐ నిన్న విచారణకు సంబంధించిన పూర్తి నివేదికను సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు అందజేసింది. అయితే నివేదిక కాపీని సీబీఐ కోర్టులో అందించాలని హైకోర్టు సీబీఐని ఆదేశించింది. ఈ కేసు విచారణను వచ్చే వారానికి హైకోర్టు వాయిదా వేసింది. ఆయేషా మీరా హత్య కేసులో దర్యాప్తు పూర్తి చేశామని తొలుత సీబీఐ అధికారులు హైకోర్టుకు నివేదించారు. దర్యాప్తు తుది నివేదిక దాఖలు చేసేందుకు సీబీఐ అధికారులకు కోర్టు అనుమతి ఇవ్వడంతో సీల్డ్ కవర్‌లో నివేదిక కాపీలను సీబీఐ అధికారులు హైకోర్టుకు సమర్పించారు. వాటిని భద్రపరచాలని రిజిస్ట్రీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

వివరాల్లోకి వెళితే.

విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలో గల ఓ హాస్టల్‌లో ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా(17)పై గుర్తు తెలియని వ్యక్తి అత్యాచారం చేసి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన 2007 డిసెంబర్ 27న జరగ్గా రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఆమె మృతిపై పలు




అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ కేసులో తొలుత ఒక రౌడీ షీటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత నందిగామ సమీపంలోని అనాసాగరంకు చెందిన సత్యంబాబు అనే యువకుడు ఈ దారుణానికి పాల్పడ్డాడని పోలీసులు గుర్తించి అరెస్టు చేసి జైలుకు తరలించారు.

ఈ కేసులో ట్రయల్ కోర్టు సత్యంబాబును దోషిగా తేల్చి జైలు శిక్షను విధించింది. సత్యంబాబును బలిపశువు చేశారని, అసలైన దోషులను విచారించి అరెస్టు చేయలేదని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ క్రమంలో సత్యంబాబు జైలు శిక్ష అనుభవిస్తూనే హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు విచారణ జరిపి సత్యంబాబును నిర్దోషిగా తేలుస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో అతను జైలు నుంచి విడుదలయ్యాడు. అయేషా మీరా తల్లిదండ్రులు ఈ కేసులో అసలైన దోషులను పట్టుకుని శిక్షించేందుకు సీబీఐ దర్యాప్తు చేయాలని న్యాయపోరాటం చేశారు. దీంతో హైకోర్టు ఆదేశాలతో సీబీఐ రంగంలోకి దిగి విచారణ పూర్తి చేసింది. సీబీఐ అధికారులు సీల్డ్ కవర్‌లో దర్యాప్తు నివేదికను హైకోర్టుకు అందజేయడంతో నివేదికలో ఏముందనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## వయస్సు అడ్డుకాదు ఉద్యోగం అడ్డంకి కాదు..!

### మంచిర్యాల జిల్లా ఆరోగ్య అధికారి..!
### డా. హరీష్ రాజ్‌కు మైక్రో బయాలజీలో ఎండి పట్టా
### పట్టుదల ఉంటే సాధించలేనిది లేదు?
### అనే జీవిత సూత్రానికి బ్రతికున్న నిదర్శనం

**నివాస్ న్యూస్ మంచిర్యాల జూన్ 21:**

వయస్సు 60 దాటినా ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలతో నిండిన నిత్యం అయినా చదువు పట్ల ఆసక్తి ఏమాత్రం తగ్గలేదు. మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ తాజాగా మైక్రో బయాలజీలో ఎండి పట్టా సాధించి ఆశ్చర్యపరుస్తున్నారు. ఇదే కాదు, సర్వీసులో ఉన్నంత కాలంలో మైక్రోబయాలజీలో ఎండి పట్టా పొందిన తొలి ప్రభుత్వ జిల్లా వైద్యాధికారి అయ్యారు.

ఇది కేవలం ఒక డిగ్రీ కాదు ౹ ఇది లక్షల మందికి స్ఫూర్తి. “వయస్సుతో పనిలేదు, చదువంటే ఓ పయనం” అనే నిజాన్ని ఆయన నిరూపించారు. ఉద్యోగ బాధ్యతలు కొనసాగించడమే కాదు పేదలకు వైద్యం అందించాలన్న పట్టుదలతో రోజంతా తహతహలాడే డాక్టర్ హరీష్ రాజ్ రాత్రిళ్లు చదువులతో గడిపారు.

సేవా పథంలో సాగిన విద్యా ప్రయాణం

1985లో కాకతీయ మెడికల్ కాలేజ్, వరంగల్ నుండి ఎంబీబీఎస్ పూర్తి చేసిన డా. హరీష్ రాజ్, అనేక జిల్లాల్లో జిల్లా వైద్యాధికారిగా పనిచేశారు. కేవలం పదవికి పరిమితి కాకుండా ౹ ప్రతి ప్రాంతంలో పేదలకు నిస్వార్థంగా వైద్యం అందిస్తూ ముందుండారు.

2012–2015 మధ్య కాలంలో కాకతీయ మెడికల్ కాలేజీలో మైక్రోబయాలజీ ఎండీకు ప్రవేశించి, ఉద్యోగానికి విరామం లేకుండానే జూన్ 2025 నాటికి విజయవంతంగా పూర్తిచేశారు.

కుటుంబం సంపన్నం విద్యతో, సేవతో

తల్లి మంగమ్మ, తండ్రి అమర్ సింగ్ ఇద్దరూ దివంగతులు. భార్య పద్మ గృహిణి. కుమార్తె డా. మౌనిక వైద్యాధికారి కాగా, అల్లుడు వీరన్న బ్యాంక్ అధికారి. కొడుకులు వికాస్ రాజ్ (సాఫ్ట్‌వేర్ ఇంజినీర్), ప్రేమ్ రాజ్ (ఆర్బీఐ గ్రేడ్ బీ అధికారి).



మనవళ్లు విహాన్, ఆనంద్, సామ్ లు కుటుంబంలో వెలుగులు కురిపిస్తున్నారు.

ప్రజాసేవలో నిరంతర కృషి

డాక్టర్ హరీష్ రాజ్ మాట్లాడుతూ ౹ “ఈ విజయాన్ని నా కుటుంబానికి, నా సేవాభావానికి అంకితం చేస్తున్నాను. భవిష్యత్తులో మరింత వైద్య సేవలు అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను” అని హర్షం వ్యక్తం చేశారు.

“పట్టుదల ఉంటే పతాకం సాధ్యం”

వైద్యశాఖలో పని చేస్తూనే ఎండీ పూర్తి చేసిన మొట్టమొదటి జిల్లా వైద్యాధికారి

## వసతి లేక.. ఆహారం అందక

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) : అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి విశాఖకు వచ్చిన 22 వేల పైచిలుకు మంది గిరిజన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వారికి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. విఐపిల సేవలో తరించి గిరి విద్యార్థులను గాలికి వదిలేశారన్న విమర్శలు వెల్లువెత్తాయి. గిన్నిస్ రికార్డు కోసం 108 సూర్య నమస్కారాలను సామూహికంగా చేయించేందుకు శుక్రవారం విద్యార్థులను ఎయు ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌కు తీసుకొచ్చారు. అయితే వారికి సరైన ఆహారం, తాగునీరు, మరుగుదొడ్లు, వసతి సౌకర్యాలు కల్పించకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాత్రి భోజనాలు చాలకపోవడంతో చాలా మంది విద్యార్థులు ఆకలితో అలమటించారు. వసతి ఏర్పాట్లు లేక వందల మంది మైదానాల్లో, బస్సుల్లో నిద్రించారు. క్యూలైన్లలో గంటల తరబడి నీరు, భోజనం కోసం వేచి ఉండాల్సిన అవస్థ ఏర్పడింది. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర మంత్రులతో పాటు ఉన్నతాధికారులు ముందుగానే విశాఖపట్నం చేరుకుని కార్యక్రమ ఏర్పాట్లలో నిమగ్నమైనప్పటికీ ఈ విద్యార్థుల పరిస్థితిని మాత్రం పట్టించుకోలేదు. విశాఖ వ్యాలీ, పెందుర్తిలోని కల్యాణ మండపాలకు తరలించిన కొంతమందికి తప్ప మిగిలిన వారికి వసతి కరువైంది. శనివారం తెల్లవారుజామున నాలుగు గంటలకే యోగాకు సిద్ధంగా ఉండాలని విద్యార్థులకు చెప్పిన



అధికారులు వారికి సౌకర్యాలు మాత్రం కల్పించకపోవడం చర్చనీయాంశమైంది. ఉదయం అల్పాహారం కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గంటల తరబడి నిరీక్షించారు.

పిఎం.పాలెం క్రికెట్ స్టేడియంలో గందరగోళం

పిఎం.పాలెం వద్దగల ఎసిఎ – విడిసిఎ క్రికెట్ స్టేడియంలో యోగాడే టీషర్టులు, మ్యాట్ల కోసం జనం ఎగబడ్డారు. దీంతో గందరగోళం నెలకొంది. ఈ స్టేడియాన్ని గాజువాక ప్రాంతానికి చెందినవారికి కేటాయించారు. వారు ట్రాఫిక్‌లో ఇరుక్కుని యోగాసనాలు వేసేందుకు సకాలంలో చేరుకోలేదు. దీంతో అధికారులు వేరే ప్రాంతానికి చెందిన వారిని అనుమతించారు. ఈ క్రమంలో అక్కడ కొంత మందికి టీషర్టులు, మ్యాట్లు అందలేదు. అలాగే గాజువాక ప్రాంతానికి చెందిన ఒక కూటమి నాయకుడు టీషర్టులు, మ్యాట్లు ఉన్న బస్తాలను పట్టుకుపోవడం మరింత గందరగోళానికి దారితీసింది.

## పిడుగురాళ్ల పట్టణం లో అట్టహాసంగా ప్రారంభమైన యోగా దినోత్సవ వేడుకలు..

పిడుగురాళ్ల నివాస్ న్యూస్ ప్రతినిధి స్థానిక మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు,ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులతో కలిసి యోగ చేసిన యరపతినేని ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ ఆరోగ్య వికాసాన్ని పెంచి మానసిక ఆందోళనని తగ్గించి అద్భుతమైన ఔషధంగా భావించే యోగా సాధనకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారన్నారు యోగ మన భారతీయ సంస్కృతిలో ఒక భాగం అని అంతర్జాతీయ స్థాయిలో యోగా యొక్క ప్రాముఖ్యతను నలు దిశలా వ్యాపించేట్లు చేసిన ప్రధాని మోడీని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించాలని మరియు అందరూ ఆచరించాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు యోగా టీచర్లు అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.






## పల్నాడు జిల్లా యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ






నరసరావుపేట నివాస్ న్యూస్ ప్రతినిధి నర్సరావుపేట లోని గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యాలయం లో గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , పల్నాడు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది జూన్ 23న పల్నాడు జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమం కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి ఐనా కూడా ఇంత వరకు యువత కి ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా యువతకు ఉపాధి కల్పించకుండా, నిరుద్యోగ భృతి 3000 ఇవ్వకుండా యువత ని మోసం చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఈ నెల 23న సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వటం జరుగును పల్నాడు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కందుల శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో పల్నాడు జిల్లాలోని అన్ని నియోజకవర్గ వైస్సార్సీపీ యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగులు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో చిలకలూరిపేట నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు ప్రభుదాసు నాయుడు. మరియు పలువురు వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు

## ఉద్యమ నేత కామ్రేడ్ పున్నారావు కామ్రేడ్ క్రాంతి కుమార్ స్మరించుకుంటూ సభ..





విజయవాడ నివాస్ న్యూస్ ప్రతినిధి దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం పిడిఎఫ్ నాయకులు కామ్రేడ్ పున్నారావు, కామ్రేడ్ క్రాంతి కుమార్ సంస్మరణ సభను దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం పిడిఎంఆధ్వర్యంలో శనివారంగాంధీనగర్, ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిడిఎంరాష్ట్ర కార్యదర్శి కె వెంకటేష్ అధ్యక్షత వహించగ వీక్షణం పత్రికా ఎడిటర్ ఎన్ వేణుగోపాల్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి, భారత దళారి పాలకులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలలో క్రియాశీలకంగా కామ్రేడ్ పున్నారావు, కామ్రేడ్ క్రాంతికుమార్ కుమార్ పనిచేశారు అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో మావోయిస్టులను నిర్మూలన పేరుతో ఆపరేషన్ గ్రీన్ హంట్ దగ్గర నుంచి నేటి కగారు వరకు పాలకుల విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమాలకు తోడుగా నిలబడ్డారన్నారు. అడవుల్లోని ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీల దోపిడీని అడ్డుకున్నందుకే ఆదివాసీలను, మావోయిస్టులను వందల మందిని చంపి మారణ హోమాన్ని సృష్టిస్తున్నారన్నారు. మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని కాల్పుల విరమణ పాటిస్తున్నామని ప్రకటించిన శాంతి చర్చలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధపడక పోవడానికి కారణాలు అటవీ చట్టాలను అమలు చేయాలి కార్పొరేట్ కంపెనీలతో కుదుర్చుకున్న ఎంఈఓ లను రద్దు చేసుకోవాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వం చర్చలకు సిద్ధం కావడం లేదు, మార్చి -31- 2026 నాటికి మావోయిస్టు రహిత భారత్ గా ప్రకటిస్తామని కేంద్రంలోని అమిత్ షా, మోడీ ప్రకటిస్తు వందల మందిని బూటకపు ఎన్కౌంటర్లలో కాల్చి చంపుతున్నారు. ఆపరేషన్ కగార్ ఆపివేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరిపి అటవీ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో విరసం రాష్ట్ర అధ్యక్షులు అరసవల్లి కృష్ణ, పిడిఎం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు , ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు పోలారు, ఓ పి డి ఆర్ నాయకులు హనుమంతరావు, బెజవాడ బార్ అసోసియేషన్ రాంప్రసాద్, పి కే యం నాయకురాలు రాణి, నిర్బంధ వ్యతిరేక వేదిక కె రవిచంద్ర, పికేఎస్ నాయకులు పోతురాజు, కాంతి కుమార్ కొడుకు కిరణ్ కూతురు కల్పన, పున్నారావు మేనల్లుడు శివరాం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఉత్సాహంగా యోగాంధ్ర

దర్శి: నివాస్ న్యూస్ ప్రతినిధి , 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమం ఉత్సాహంగా జరుగుతూ ఉంది. ఈ కార్యక్రమంలో దర్శి టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, సిఐ రామారావు,

కమిషనర్ మహేశ్వరరావు, తహశీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో కృష్ణమూర్తి, టిడిపి బీజేపీ జనసేన పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు, అన్నీ డిపార్ట్ మెంట్ ల అధికారులు ఉద్యోగులు, వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, దర్శి టౌన్ కు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా వేలాదిగా పాల్గొన్నారు.




## హమ్మయ్య ఆ హీరోయిన్ హిట్టు కొట్టిందోచ్..!



రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. అందాల భామ కెతిక శర్మ ఆకాష్ పూరీ చేసిన రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అంతకుముందు డబ్ స్మాష్ వీడియోలతో సోషల్ మీడియాలో క్రేజీ ఫాలోయింగ్ ఏర్పరచుకున్న అమ్మడు తెలుగు ఆఫర్ అందుకోగానే సూపర్ అనిపించుకుంది. ఐతే రొమాంటిక్ సినిమాలో కెతిక గ్లామర్ షో మెప్పించినా సినిమా వర్క్ అవుట్ కాలేదు. ఇక ఆ తర్వాత అశ్వద్ధామ చేసినా అది తుస్సుమన్నది. హీరోయిన్ గా చేసిన సినిమాలు ఫ్లాప్ అయితే ఆ కథానాయికలకు అవకాశాలు రావడం కష్టం. కెతిక విషయంలో కూడా అదే జరిగింది. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్, సాయి ధరం తేజ్ చేసిన బ్రో సినిమాలో కూడా నటించింది కెతిక. అది కూడా అంతగా కెరీర్ కి హెల్ప్ అవ్వలేదు. ఐతే కెరీర్ డైలమాలో పడిన ఈ అమ్మడు శ్రీవిష్ణు సినిమా ఛాన్స్ అందుకుంది. సింగిల్ అంటూ వచ్చిన సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. సింగిల్ సినిమాలో కెతిక లుక్స్ కూడా చాలా బాగున్నాయి. అమ్మడు కాస్త స్లిమ్ గా మారినట్టుగా ఉంది. అవకాశాల కోసం తమని తాము మార్చుకునే హీరోయిన్స్ కి కచ్చితంగా టాలీవుడ్ లో మంచి ఎంకరేజ్ మెంట్ ఉంటుంది. రొమాంటిక్ సినిమాతోనే తెలుగు ఆడియన్స్ లో హాలిలిట్ ఇమేజ్ తెచ్చుకున్న కెతిక ఫైనల్ గా సింగిల్ తో సక్సెస్ రుచి చూసింది ఈ సింగిల్ ఇచ్చిన హిట్ జోష్ తో కెతిక ఇక మీదట ఇదే సక్సెస్ ఫాం కొనసాగిస్తుందేమో చూడాలి. సినిమా కథల విషయంలో హీరోయిన్స్ అందరు చేసే తప్పులనే చేస్తూ వచ్చింది కెతిక శర్మ. కేవలం రెండు డైలాగ్స్, 3 పాటల్లో కనిపించే సినిమాలు చేసినా లెక్క పెట్టుకోవడానికి తప్ప కెరీర్ కు ఎలాంటి ఉపయోగం ఉండదు. ఐతే ఇప్పుడిప్పుడే రియాలిటీని అర్థం చేసుకుంటున్న కెతిక ఇక మీదట కథల విషయంలో జాగ్రత్త పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. సింగిల్ హిట్ జోష్ లో ఉన్న కెతిక ఇదే ఊపులో మరో సినిమా అవకాశం అందుకుని అది కూడా సక్సెస్ కొడితే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ కెరీర్ కి ఇబ్బంది ఉండదని ఫిక్స్ అవ్వొచ్చు.

## నాగార్జున సెంచరీ గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లోనా!

కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. స్టోరీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వడంలేదు. ఇప్పటికే చాలా మంది దర్శకులు స్టోరీలు వినిపించారు. కానీ ఆవేవి కింగ్ ని మెప్పించలేకపోయాయి. నచ్చిన స్టోరీల విషయంలో సరైన డెవలెప్ మెంట్స్ కుదరడంతో ముందడుగు పడలేదు. ఈ నేపథ్యంలో తమిళ్ డైరెక్టర్ రా కార్తీక్ పేరు తెరపైకి వచ్చింది. ఇతడేమి స్టార్ డైరెక్టర్ కాదు. సక్సెస్ రికార్డులేవు. రెండు చోట్లా కూడా ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే నాగ్ ఇప్పుడీ డైరెక్టర్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇటీవలే స్టోరీ వినిపించినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉ




ంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ తాజాగా ఇదొక మాఫియా బ్యాక్ డ్రాప్ లో డిఫరెంట్ జోనర్ కథ అని తెలిసింది. స్టోరీలో ఆ పాయింట్ కే నాగార్జున ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రథమార్ధం పూర్తి స్టోరీని నేరేట్ చేసాడట. అది నాగ్ కి బాగా నచ్చింది. ప్రస్తుతం ద్వితియార్ధం కథ రెడీ అవుతుందని సమాచారం. ఇటీవలే స్టోరీకి సంబంధించి పనులు ఎంతవరకూ వచ్చాయని నాగార్జున స్వంయగా ఫోన్ చేసి వివరాలు ఆరా తీసారట. అందుకు కార్తీక్ మరో రెండు..మూడు నెలలు సమయం పట్టొచ్చాని చెప్పారట. దీంతో నాగ్ కూడా కావాల్సినంత సమయం తీసుకుని ద్వితి యార్ధం బాగా ఉండేలా చూడమన్నారట. సెకెండ్ హాఫ్ నచ్చితే నాగ్ సెంచరీ కన్ఫమ్ అయినట్లే. ప్రస్తుతం నాగార్జున 'కూలీ','కుభేర' చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమా కథలు కూడా గ్యాంగ్ స్టర్ స్టోరీలే. దీంతో నాగ్ ఆ స్టోరీలకు బాగా కనెక్ట్ అయినట్లు కనిపిస్తుంది.

## నోరాతో పోటీపడలేక చేతులెత్తేసారు

ఇటీవల విడుదలైన నెట్ఫ్లిక్స్ సిరీస్ లో ఎవరు ముచ్చటించినా నోరా లుక్స్ గురించి , అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. బాహుబలి మనోహరిగా నోరా ఫతేహికి ఉన్న గుర్తింపు అంతా ఇంతా కాదు. యూత్ లో నోరాను ఆరాధించి, ప్రేమించే వీరాభిమానులు న్నారు. అందుకే బాలీవుడ్ లో ఎంత పోటీ ఉన్నా, కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా ఏల్తోంది. తనదైన అందం ఆకర్షణ, అద్భుతమైన డ్యాన్సింగ్ నైపుణ్యంతో నోరా ఫతేహి ఈ డికేడ్ లో గుబులు పుట్టిస్తోంది. ఇటీవల విడుదలైన నెట్ఫ్లిక్స్ అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా నోరా బంగారు రంగు బికినీలో గుబులు రేపిన తీరు గురించి చర్చిస్తున్నారు. ఇందులో భూమి పెడ్నేకర్ లాంటి భామ రసవత్తరమైన సన్నివేశాల్లో కనిపించినా కానీ, నోరాషో స్టాపర్ గా నిలిచింది. ఇక ఇందులో ఇషాన్ ఖట్టర్ , భూమి పెడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటించగా, నోరా పరిమిత సమయం మాత్రమే కనిపిస్తుంది. జీనత్ అమన్, సాక్షి తన్వర్, విహాన్ సమత్, మిలింద్ సోమన్, చంకీ పాండే వంటి ప్రతిభావంతులైన తారలు ఈ సిరీస్ లో నటించారు. కానీ ఇది చెత్త కథ, కథనాలతో విసిగించిందని రివ్యూవర్లు పేర్కొన్నారు. ఈ సిరీస్ కి ప్రధాన ఆకర్షణ ఏది? అంటే నోరా ఫతేహి అందచందాలు, బికినీ యాక్ట్ అని చెబుతున్నారు. నోరా ఫోటోలు వీడియోలు కూడా అంతర్జాలంలో వైరల్ అవుతున్నయి. నోరా ది రాయల్స్ లో ప్రిన్సెస్ ఆయేషా అనే పాత్రలో నటించింది. ఇషాన్ ఖత్తర్ మాజీ ప్రేయసిగా స్టీమీ సన్నివేశాల్లో జీవించింది.



## నివాస్ సినిమా న్యూస్



మేఘా హాట్ ఇన్ శారీ